


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం మార్చి 26,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - బహళ పక్షంతిథి:పాడ్యమి మ1.31 వరకువారం:మంగళవారం (భౌమ్యవాసరే) నక్షత్రం:హస్త మ12.27 వరకుయోగం:ధృవం రా9.15 వరకుకరణం:కౌలవ మ1.31 వరకు తదుపరి తైతుల రా2.21 వరకువర్జ్యం:రా9.11 - 10.56 దుర్ముహూర్తము:ఉ8.27 - 9.16 మరల రా10.53 - 11.41అమృతకాలం:ఉ7.36వరకురాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 176 వైఎస్ఆర్/కడప మంగళవారం,26 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 176 YSR/KADAPA Tuesday, 26 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# లోక్‌సభ బరిలో కంగన.. 111 మంది అభ్యర్థులతో భాజపా ఐదో జాబితా ఇదే



దిల్లీ: మార్చి 25 (తరణం బ్యూరో) లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భాజపా ఐదో జాబితాను ఆదివారం రాత్రి విడుదల చేసింది.17 రాష్ట్రాల్లో 111 స్థానాలకు అభ్యర్థులతో ఈ జాబితాను ఖరారు చేసింది. ఏపీలో 6 స్థానాలకు, తెలంగాణ 2, బిహార్‌లో 17, గోవాలో 1, గుజరాత్ 6, హరియాణా 4, హిమాచల్‌ప్రదేశ్ 2, ఝూరఖిండ్ 3, కర్ణాటక 4, కేరళ 4, మహారాష్ట్ర 3, మిజోరం 1, ఒడిశా 18, రాజస్థాన్ 7, సిక్కిం 1, ఉత్తర్‌ప్రదేశ్ 13, పశ్చిమబెంగాల్ 19 చొప్పున అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇప్పటివరకు నాలుగు జాబితాలుగా 291 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో తాజాగా పార్టీలో చేరిన నవీన్ జిందాల్, సీతా సోరెన్‌లతో పాటు పలువురు కేంద్రమంత్రులు, కలకత్తా హైకోర్టు మాజీ జడ్జి అభిజిత్ గంగోపాధ్యాయ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్, రామాయణ్ నటుడు అరుణ్ గోవిల్‌లకు చోటు దక్కింది. యూపీలోని పిలిభిత్‌లో సిట్టింగ్ ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీని తప్పించి.. యూపీ మంత్రి జితిన్ ప్రసాదను ఆ సీటు నుంచి బరిలో దించింది. దీంతో ఇప్పటివరకు భాజపా ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 402కి చేరింది.తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేసే అభ్యర్థులు వీరే..తెలంగాణలోని మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేశ్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్‌రావు బరిలో దించుతున్నట్లు ప్రకటించారు.ఏపీలో పోటీ చేసే అభ్యర్థులు..అరకు : కొత్తపల్లి గీతబీ అనకాపల్లి: సీఎం రమేష్‌బీ రాజమహేంద్రవరం: పురందేశ్వరిబీ నర్సాపురం: భూపతిరాజు శ్రీనివాస వర్మబీ తిరుపతి (ఎస్సీ): వరప్రసాదరావుబీ రాజంపేట: కిరణ్ కుమార్ రెడ్డి బరిలో కొందరు ప్రముఖులు కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ - ఉజియర్‌పుర్(బిహార్)బీ గిరిరాజ్‌సింగ్ - బెగుసరాయి(బిహార్)బీ రవిశంకర్ ప్రసాద్ - పట్నా సాహిబ్ (బిహార్)బీ సుల్తాన్‌పుర్ - మేనకా గాంధీ (ఉత్తరప్రదేశ్), కంగనా రనౌత్ - మండి (హిమాచల్‌ప్రదేశ్)బీ నవీన్ జిందాల్ - కురుక్షేత్ర (హరియాణా)బీ సీతా సోరెన్ - దుమ్కా (ఝూర ండ్)బీ జగదీష్ షెట్టర్ - బెళగావి (కర్ణాటక)బీ కె. సుధాకరన్ - చిక్కబళ్లాపూర్ (కర్ణాటక)బీ ధర్మేంద్రప్రధాన్ - సంబల్‌పుర్ (ఒడిశా)బీ ప్రతాప్ సారంగి - బాలాసోర్ (ఒడిశా)బీ సంబిత్ పాత్రా - పూరి (ఒడిశా)బీ అపరజిత సారంగి - భువనేశ్వర్ (ఒడిశా)బీ అరుణ్ గోవిల్ -మేరట్ (ఉత్తరప్రదేశ్), రాజీవ్ ప్రతాప్ రూడీ - సరన్ (బిహార్), కె. సురేంద్రన్ -వయనాడ్ (కేరళ) నుంచి బరిలో నిలుస్తున్నారు

# పిఠాపురం నుంచి పవన్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం: వర్మ



అమరావతి: మార్చి 25 (తరణం బ్యూరో) పిఠాపురం నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెదేపా ఇన్‌ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ చెప్పారు. ఆదివారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్మ, కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ తెదేపా బాధ్యులు సుజయకృష్ణ రంగారావు.. పవన్‌తో సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను ఇద్దరు నేతలు పవన్‌కు వివరించారు. పవన్‌ను భారీ ఆధిక్యంతో గెలిపించుకొంటామని నేతలిద్దరూ స్పష్టం చేశారు. త్వరలో పిఠాపురం నుంచి ప్రచారం ప్రారంభించనున్నట్టు జనసేన అధినేత తెలిపారు. మూడు పార్టీలు సమన్వయంతో కలిసి పని చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఒకే రోజు రెండు రష్యా నౌకలను ధ్వంసం చేసిన ఉక్రెయిన్

ఇంటర్నెట్‌డెస్క్: మార్చి 25 (తరణం బ్యూరో) ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లసముద్ర దళంలోని రెండు కీలక నౌకలను కీవ్ దళాలు ఒకే రోజు ధ్వంసం చేశాయి.ఈ విషయాన్ని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటించింది. యమాల్, ఆజోవ్ ల్యాండింగ్ షిప్స్‌ను పేల్చివేసినట్లు తెలిపింది. మరోవైపు యూకే రక్షణ మంత్రి గ్రాంట్ షాంప్స్‌మ మాట్లాడుతూ ఉక్రెయిన్ చర్య చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. "పుతిన్ నల్ల సముద్రం నుంచి సురక్షితంగా పోరాడే అవకాశం లేదు. 1783 నుంచి రష్యా బ్లాక్ సీ దళం నిర్వహిస్తున్నా ప్రయోజనం లేదు" అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిని ప్రపంచం తట్టుకోలేదని షాంప్స్ పేర్కొన్నారు. రష్యా దాడులను తట్టుకొనేలా కీవ్‌కు తాము అండగా ఉంటామన్నారు. తాజా దాడితో రష్యాకు ఇక కేవలం మూడు ల్యాండింగ్ షిప్‌లు మాత్రమే నల్ల సముద్రంలో మిగిలినట్లైంది. యుద్ధం మొదలు సమయంలో మాస్కో వద్ద ఇటువంటివి 13 నౌకలు ఉండేవి. వారు ఉక్రెయిన్‌కు పారిపోవాలనుకున్నారు మరోవైపు రష్యా నియమించిన సెవస్టపోల్ గవర్నర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ దాడిలో స్థానిక నివాస భవనాలు, రవాణా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించవద్దని ప్రజలను కోరారు. 17 బస్సులు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇక కీవ్ ప్రయోగించిన 10 క్షిపణులను కూల్చివేశామని చెప్పారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదాపు 20 రష్యా యుద్ధ నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది. దీంతో ఇక్కడ ఉన్న బ్లాక్‌సీ



దళంలోని మూడోవంతు నౌకలను ముంచేసినట్లైంది. వాస్తవానికి ఉక్రెయిన్‌కు అసలు నౌకాదళం అనేదే లేకుండా ఈ స్థాయిలో రష్యాకు నష్టం కలిగించడం విశేషం. ఉక్రెయిన్ దాడులను తట్టుకోలేక గతేడాది రష్యా చాలా వరకు బ్లాక్ సీ నౌకాదళాన్ని ఇతర ప్రాంతాలకు తరలించింది. సెప్టెంబర్లో సెవస్టపోల్‌లోని నౌకాదళ ప్రధాన స్థావరాన్ని కూడా ఉక్రెయిన్ ధ్వంసం చేసింది

# కూటమి అధికారంలోకి రాగానే పోలీసు నియామకాలు: నారా లోకేశ్



అమరావతి: మార్చి 25 (తరణం బ్యూరో) తెదేపా-జనసేన-భాజపా కూటమి అధికారంలోకి రాగానే పోలీసు నియామకాలు చేపడతామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తాడేపల్లిలో ఫైన్ ఉడ్ అపార్టుమెంట్ వాసులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు.ఐదేళ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. వాళ్లు గొడవలు సృష్టిస్తారు.. ఓర్పు, సహనంతో అందరూ ఓటు వేయాలి.మీ ఓటును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి. ఎందుకంటే జగన్‌ను మించిన దొంగ లేరు. సొంత బాబాయ్‌ని చంపి ఆ నింద మాపై వేశారు. ఐదు సంవత్సరాల తర్వాత నిజం బయటకు వచ్చింది.తెదేపా హయాంలో మంగళగిరి ఆటోనగర్‌లో ఐటీ కంపెనీలు తీసుకొచ్చాం. సుమారు 2 వేల మంది వీటిలో ఉపాధి పొందుతున్నారు. అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి చేస్తాం. స్వర్ణకారుల కోసం సెజ్ ఏర్పాటు చేస్తాం" అని నారా లోకేశ్ అన్నారు.

# మాస్కో ఉగ్రదాడి... నేరాన్ని అంగీకరించిన ముష్కరులు



మాస్కో: మార్చి 25 (తరణం బ్యూరో) మాస్కో ఉగ్రదాడిలో పోలీసులకు చిక్కిన నలుగురు ముష్కరుల్లో ముగ్గురు నేరాన్ని అంగీకరించారు. సంగీత కచేరీపై తుపాకులు, బాంబులతో విరుచుకుపడిన వారిలో తామూ ఉన్నామని ఆదివారం కోర్టు ముందు వెల్లడించారు.దీంతో తజకిస్థాన్‌కు చెందిన ఈ నలుగురినీ మే 22 వరకు కస్టడీలోకి తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఉగ్రవాద చర్యల కింద పోలీసులు మొత్తం ఏడుగురు అనుమానితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలోనే ఈ నలుగురు ఉన్నారు. వీరు అఫ్గానిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్-ఖొరాసన్ ఉగ్రముఠాకు చెందినవారిగా అనుమానిస్తున్నారు. ముగ్గురు నేరాన్ని అంగీకరించగా.. మరొకర్ని అసలు మాట్లాడలేని స్థితిలో కోర్టుకు తీసుకొచ్చారు. విచారణ సాంతం అతడు వీల్‌ఛైర్‌లో కళ్లు మూసుకొని ఉన్నాడు. మిగిలిన ముగ్గురూ తీవ్ర గాయాలతో కనిపించారు. దర్యాప్తు సమయంలో వారిపై అక్కడి బలగాలు చేయి చేసుకొని ఉంటాయని రష్యన్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంట్లో వాస్తమెంత అనేది ధ్రువీకరణ కాలేదు.ఈ నలుగురు నిందితులను రష్యా-బెలారస్ సరిహద్దుల్లోని ఓ గ్రామంలో బంధించి విచారించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. డబ్బు కోసమే ప్రజలపై కాల్పులు జరిపానని నిందితుల్లో ఒకరు వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కథనం ప్రచురించింది. దాదాపు 5,425 డాలర్లు ఆఫర్ చేసినట్లు వెల్లడించింది. దీంట్లో సగం మొత్తం ఇప్పటికే వారికి అందినట్లు తెలిపింది. మరోవైపు రష్యా (%=బంంఖు%) టెలిగ్రాం ఛానళ్లలోనూ అనేక వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. ఓ నిందితుడు చెవిపై తీవ్ర గాయంతో అడవి నుంచి బయటకు వస్తున్నట్లు వీడియోల్లో కనిపించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇంకో వీడియోలో అదే వ్యక్తి మోకాళ్లపై కూర్చొని దర్యాప్తు అధికారులకు సమాధానం ఇస్తున్నట్లు ఉందని తెలిపింది. మరోవైపు మార్చి 23న క్రాకస్ హాల్‌లో జరిగిన దాడికి సంబంధించినదిగా భావిస్తున్న ఓ వీడియోను ఇస్లామిక్ స్టేట్ శనివారం విడుదల చేసింది. ముష్కరుల్లో ఒకడిగా భావిస్తున్న వ్యక్తి ఫొటోను కూడా బహిర్గతం చేసింది.మరోవైపు ముష్కరులు ఉక్రెయిన్‌కు పారిపోయే ప్రయత్నంలో పట్టుబడ్డారని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. శుక్రవారం నాటి ఘటనతో తమకేమాత్రం ప్రమేయం లేదని ఉక్రెయిన్ తోసిపుచ్చిన నేపథ్యంలో ఆదివారం ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. అఫ్గాన్‌కు చెందిన ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ఈ కాల్పులకు తామే తెగబడినట్లు చెప్పినా.. పుతిన్ మాత్రం ఈ పేరు ప్రస్తావించలేదు. కాల్పుల ఘటనలో 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిని రక్తపాత, అనాగరిక ఉగ్రచర్యగా అభివర్ణించారు. అనుమానితులు నలుగురూ ఉక్రెయిన్ వైపు ముందే సిద్ధం చేసుకున్న మార్గం ద్వారా తప్పించుకోవాలని ప్రయత్నించగా తమ బలగాలు పట్టుకున్నాయని చెప్పారు.

# లండన్‌లో రోడ్డు ప్రమాదం.. భారత పీహెచ్‌డీ విద్యార్థిని మృతి

లండన్: మార్చి 25 (తరణం బ్యూరో) లండన్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో భారత్‌కు చెందిన చేష్టా కొచ్చర్ దుర్మరణం చెందారు. 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్' లో ఆమె పీహెచ్‌డీ చేస్తున్నారు.ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్టు కోసం పనిచేశారు."చేష్టా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్ చేస్తుండగా.. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైన వ్యక్తి. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను" అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మార్చి 19న ఎల్ఎస్ఈ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా.. ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌పీ కొచ్చర్ (రిటైర్డ్) మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగ్రామ్‌లో నివాసముండే చేష్టా.. సెప్టెంబరులోనే పీహెచ్‌డీ కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె దిల్లీ విశ్వవిద్యాలయం, ఆశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బిహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు

26.03_Thur-Tharanam 1-8.qxd 3/25/2024 7:15 PM Page 2



# భైకును ఢీకొన్న కారు - ఇద్దరు మృతి



ఒంటిమిట్ట మార్చి 25 తరణం విలేఖరి కడప చెన్నై ప్రధాన రహదారిపై గల ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం బైకును కారు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది.. నడింపల్లి గ్రామానికి చెందిన లగమ వెంకటసుబ్బారెడ్డి అలియాస్ గోపాల్ రెడ్డి మరియు ఆదెన రామచంద్రారెడ్డి ఒంటిమిట్ట నుండి నడింపల్లికి బైక్ పై వెళ్తున్న సందర్భంలో కడప నుండి వస్తున్న కారు ఢి కొనడంతో ఈ ఘటన జరిగినది. లగమ వెంకటసుబ్బారెడ్డి ఘటనా స్థలంలో చనిపోయారు. రామచంద్ర రెడ్డి ని 108 వాహనంలో ఆసుపత్రికి తీసుకు వెళ్తూ ఉండగా మార్గమధ్యంలో చనిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తము మృతదేహాలను కడప రిమ్స్ కు తరలించారు. గురువారం లగమ వెంకటసుబ్బారెడ్డి కుమారుడి వివాహము ఉండడంతో ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి..

# కువైట్లో గుండాపురం వాసి మృతి



బ్రహ్మంగారి మఠం, మార్చి 25(తరణం విలేఖరి) : మండలంలోని గుండాపురానికి చెందిన వ్యక్తి కువైట్లో మరణించాడు. గుండాపురానికి చెందిన బిజివేముల రామచంద్రారెడ్డి (47) బతుకు తెరువు కోసం కువైట్కు వెళ్లాడు. కాగా గతనెల 16 న భవన నిర్మాణ పనిచేస్తూ ప్రమాదవశాత్తు పైనుంచి కిందపడి గాయాలపాలయ్యాడు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతూ ఈనెల 21 న మరణించాడు. తన స్వగ్రామానికి బంధుమిత్రుల సహాయంతో మృతదేహాన్ని తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

# కమలాపురంలోఉచిత నేత్ర వైద్య శిబిరం. .

## మందులతో పాటు అద్దాలు కూడా పంపిణీ.



కమలాపురం. మార్చి 24(తరణం విలేకరి)కమలాపురం పరిసర ప్రాంత ప్రజలకు బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులచే మార్చి 27 బుధవారం స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఉదయం 9 గం" ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి డా" ఎస్. గురుమూర్తి ఏం బి బి ఎస్ .డి ఓ., డా" యస్. గురు అభిలాష్ వచ్చి రోగులను పరీక్షించి వారికి కావలసిన పరీక్షలు చేసి ఉచిత మందులు మరియు కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. కమలాపురం మండల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువకులకు ఫోటోగ్రఫీ, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు....

అన్నమయ్యమార్చి 25( తరణం బ్యూరో )కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కాలేజ్ ప్రక్కన, తిరుపతి రోడ్డు, కడపవారి ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సెల్ ఫోన్ రిపేర్ మరియు సర్వీసింగ్, రిఫ్రిజిరేటర్ రిపేర్ మరియు సర్వీసింగ్, ఏసీ రిపేరు మరియు సర్వీసింగ్ లపై గ్రామీణ యువకులకు ఏప్రిల్ 22 నుంచి 30 రోజులపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ యువకులు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ యువకులు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ వివరాలను అను ఇమెయిల్ ఐడి కి పంపి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 9440933028 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలి.

# వైభవంగా గిరి ప్రదక్షణ వార్షికోత్సవం.

కమలాపురం, మార్చి 25(తరణం విలేకరి)కడప జిల్లాకమలాపురం నియోజక వర్గం, వల్లూరు మండలంలో వెలసి ఉన్న పరమ పవిత్రమైన మహిమాన్వితమైన పుష్పగిరి పుణ్య క్షేత్రంలో గిరి ప్రదక్షిణ పునః ప్రారంభించి నేటి సంవత్సరం పూర్తి కావడంతో మొదటి వార్షికోత్సవాన్ని పుష్ప గిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి ఆదర్యంలో వైభవంగానిర్వహించారు.ఈ భగవద్కార్యంలో ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీశ్రీశ్రీ శివ దర్శ నానంద సరస్వతి మాతాజీ, గిరి ప్రదక్షణ కార్యక్రమానికి విచ్చేసి అనుగ్రహ భాషణం, శివనామ స్మరణతో, గ్రామదేవత దుర్గమ్మ తల్లిని, కాలభైరవ స్వామిని, విష్ణు పాదాన్ని దర్శించి గిరి ప్రదక్షణ చేశారు.అదే క్రమంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 8వ తరం వారసులు శ్రీశ్రీశ్రీ గోవిందస్వామి వారు శ్రీ చెన్నకేశవ స్వామిని, వైద్యనాథేశ్వర స్వామి లను దర్శించుకుని గిరి ప్రదక్షణ విజయవంతం కావడం గొప్ప విషయమని,ఆ కాలంలో బ్రహ్మంగారు ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించారని, నాకు ఈ రోజు ఆ భాగ్యం కలిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సేవకులు రమాదేవి, దుర్గ భవాని అమరావతి,బసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, కోన ఈశ్వర్ రెడ్డి,రాఘవేంద్ర వర్మ , వరప్రసాద్ రమేష్,భాస్కర ,సునీల్ సత్యనారాయణ గాంధీ, వెంకటరత్నం, కాల్వ సోమ కళానాథరెడ్డి,



బాలకృష్ణ ,తులసీశ్వర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొని భక్తులకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యేక్షించారు.

# చంద్ర బాబు ను కలిసిన ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ప్రతినిధులు.

## సమస్యలను పరిష్క రిస్తామన్న మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు.

మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ప్రతి నిధులు కలుసుకొన్నారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయన్ , రాష్ట్ర సెక్రటర్ జనరల్ పెద్దన్న గౌడు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ముని గోపాల కృష్ణ, రాష్ట్ర ఉ పాధ్యక్షులు వరదరాజులు, విజయ వాడలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలసి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అజెండా ను మరియు డిమాండ్స్ ను తెలియ జేశారు. పెన్షనర్స్ కు ప్రతి నెల 1వ తేది పెన్షన్ ఇవ్వాలని, క్వాంటమ్ అఫ్ పెన్షన్ 10 శాతం పెంచాలని, డీఆర్ అరియర్స్ చెల్లించాలని, మదనపల్లె ను జిల్లా కేంద్రము చేస్తామన్న ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కి ధన్యవాదములు చెప్పారు.





ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియ జేశారని వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదములు తెలియ జేశారు.

# 80,వ వార్డులో ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గెలుపుకు ఇంటింటా ప్రచారం

(అనకాపల్లి.మార్చి25,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 80,వ వార్డు పాత (23వవార్డు)లో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో చినరామ స్వామి కోవెల వీధి మొండిగూడెం భాజాం గారి వీధి ఎన్టీఆర్ కాలనీ దేవుడు తోటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు బివిఎస్ఎంకె జోగినాయుడు జనసేన నాయకులు మళ్ళ శ్రీను విల్లూరి హరి బిజెపి నాయకులు మారిశెట్టి భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా వారిని కండువాతో కర్రి మహాలక్ష్మి నాయుడు సూరిశెట్టి రాముడు పిల్లా దేవేంద్ర విల్లూరి మహాలక్ష్మి నాయుడు విల్లూరి రాముడు కర్రి రాము పిళ్ళా కొండయ్య నాయుడు బుద్ధ ఈశ్వరరావు ముఖ్య అతిథులను కొండవా వేసి సత్కరించారు.అనంతరం కొణతాల రామకృష్ణ గారిని 50వేల ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ఎన్నికల ప్రచారం ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జోగి నాయుడు మాట్లాడుతూ... ఈరోజు ఇంటింటా ప్రచారం చేస్తుంటే మహిళలలో మంచి స్పందన లభించిందని చంద్రబాబు పవన్ కళ్యాణ్ ను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో బలంగా చేరుకున్నాయని అందులో భాగంగానే ప్రతి ఇంటికి కరపత్రం పంచుతూ తెలుగుదేశం పార్టీ జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పథకాలను మహిళలకు వివరిస్తూ మహాశక్తి పథకం కింద వర్తించే మహిళలకు జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తారని అన్నారు,మురళి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ఇంటిలో చదువుకున్న ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని మురళి అన్నారు.శ్రీను మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కనిపిస్తూ జాబు వచ్చేవరకు నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తారని శ్రీను



అన్నారు,భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సహాయం చేస్తారని భాస్కరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోయిలాడ సత్యనారాయణ పివి రమణ పెంటకోట చంద్రరావు సూరిశెట్టి స్వర్ణ శ్రీను కర్రీ శివ సూరిశెట్టి శ్రీనివాసరావు పిలా రాముడు దొడ్డి సూర్య అప్పారావు ఆడారి జగన్నాధరావు సూరిశెట్టి నూకరాజు బుద్ధ జోగి నాయుడు దాడి పరదేశి నాయుడు సూరిశెట్టి నాగు కర్రీ మల్లేశ్వరరావు మళ్ళ గణేష్ విల్లూరి రమణబాబు దూలం రాంప్రసాద్ బొడ్డేడ శ్రీనివాసరావు బివిఎస్ అప్పారావు ఆళ్ల గొల్ల బాబు పీలా రాముడు పైసా మాస్టర్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు మళ్ళ సంతోష్ కర్రీ చక్రి విల్లూరి ధర్మరాజు సేమియా రాము బొడ్డేడ నూకరాజు కర్రీ నూకరాజు విల్లూరి సత్తిబాబు పీలా హరి దొడ్డి జగదీష్ సూరిశెట్టి శివ పెంటకోట మధు కొమ్మనాపల్లి సన్యాసినాయుడు కాంద్రేగుల రమణ అప్పారావు దాడి త్రినాథ్ ముఖేష్ అందే హేమంత్ ఆళ్ల నాగేశ్వరరావు మల్ల శ్రీనివాసరావు దొడ్డి ప్రకాష్ జగదీష్ కౌశిక్ తప్పాలి శంకర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు కొణతాల రామకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవును టి బి ని అంతంచేయొచ్చు

## -ఎస్ రవిబాబు జిల్లా క్షయనియంత్రణ అధికారి.

కడప, చిన్నచౌకు, మార్చి- 25-( తరణం విలేఖరి)-2025 నాటికి టి బి ని అంతంచేసే దిశగా ముందుకెళ్తున్నామని డాక్టర్ రవిబాబు ఈరోజు స్థానిక రిమ్స్ మెడికల్ కాలేజ్ నందు జరిగిన ప్రపంచ క్షయదినోత్సవం-2024 సంధర్భంగా ఆయన మాట్లాడారు. మొదటగా స్థానిక కడప మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా మహావీర్ సర్కిల్ కు చేరుకొని అక్కడ మానవహారం నిర్వహించి ప్రతిఒక్కరూ క్షయవ్యాధిని అంతమొందించుట వారియొక్క బాధ్యతగా పరిగణించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. 2022 లో 4687 క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు పెట్టడం జరిగిందని, అలాగే 2023 లో 4358 క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడమైనది, 2024 లో 779 గుర్తించడమైనదని ఆయన తెలిపారు. రమారమి ప్రతిసంవత్సరం కేసులశాతం తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తదనంతరం డాక్టర్ ఎ మహేశ్వర కుమార్ జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ పూర్వకాలంలో క్షయ వ్యాధివస్తే మరణం తప్పదని అనుకునేవాళ్లు, క్షయ వ్యాధిగ్రస్తులను ఇంటికిదూరంగా, మనుషులకు దూరంగా, కొంతమందిని ఆరోగ్యవరం మదనపల్లిలోఉంచి వారికి వైద్యంఇప్పించి, వ్యాధి పూర్తిగా తగ్గినతర్వాత ఇంటికి తీసుకొని వచ్చేవాళ్ళు, ఇప్పుడు అలాకాకుండా అధునాతనమైన పరీక్ష యంత్రాలు, మంచి శక్తివంతమైన మందులు, అలాగే ప్రభుత్వం ఇచ్చేటటువంటి పోషణయోజన పథకంద్వారా నెలకు 500 రూపాయలచొప్పున వారివ్యక్తిగత ఖాతాలలో జమచేయడం జరుగుతుందని, అదేకాకుండా ఇప్పుడు ప్రతిఒక్కరూ అడల్ట్ బి సి జి వేయించుకున్నట్లయితే ఈ వ్యాధిని అంతం చేయొచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. డాక్టర్ జీవి రమాదేవి రిమ్స్ జనరల్ హాస్పిటల్ సూపరెంటెంట్ మాట్లాడుతూ క్షయవ్యాధి ఒక అంటువ్యాధని దీనిని త్వరగా గుర్తించిన ప్రతిఒక్కరికి సరైనటైంలో మందులుపెట్టి వారిని సక్రమమైన పద్ధతిలో ఫాలో చేసినఎడల, అలాగే వాళ్లకుటుంబంలోఉన్న వ్యక్తులకుకూడా గళ్ళపరీక్షలుచేసి వారిద్వారా మిగతావ్యక్తులకు సోకకుండా చూసినట్లయితే ఈవ్యాధిని కొంతవరకు తగ్గించవచ్చునని తెలిపారు. డా. వి.




నూకరాజు ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి వారు మాట్లాడుతూ క్షయవ్యాధిని అంతమొందించడానికి ఒకలక్ష్యంతోను అలాగే ఒకవిజన్ తోను ముందుకెళ్లాలని తెలిపారు. మొర్టాలిటీ మరియు మోర్బిడిటిలో ఇన్ఫెక్షన్ తగ్గించాలని,కేసులు జీరోకావాలని మరణాల రేటుకూడా జీరోకావాలని ఈ అంశాలను నాలుగు స్తంభాలుగా గుర్తించాలని, 1. కేసులను గుర్తించడం 2. అటువంటి కేసులకు వైద్యం ఇప్పించడం 3. ప్రివెన్షన్ 4. ప్రభుత్వంనుంచివచ్చే పాలసీలను టీవీ వ్యాధిగ్రస్తులకు అనుకూలంగా ఉండేవిధంగా చేయడం అని తెలిపారు. ప్రజల్లోనూ విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి క్షయ వ్యాధిపట్ల అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. తదనంతరం క్షయనియంత్రణ సంస్థనందు వివిధహోదాలలో పనిచేసిన వారికి సీల్డ్ లు మరియు సర్టిఫికెట్స్ ఇచ్చి వారిని సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎస్ రవి బాబు, డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డాక్టర్ జీవి రమాదేవి, డాక్టర్ వి నూకరాజు, డాక్టర్ భరత్ కృష్ణ,డాక్టర్ విక్టర్ మనోహర్, ప్రవీణ్ కుమార్,జిల్లా క్షయ నియంత్రణ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది, నర్సింగ్ కాలేజీల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తమాధవరం ఆత్మహత్యల కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం బృందం

**-వైసిపి కబ్జాలకు ఆన్లైన్ చేసి సహకరించి, నిండు కుటుంబం ఆత్మహత్యలకు కారణమైన, ఎమ్మార్వో , ఆర్డీవో లను సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలి.**

**-బాధితుల కుటుంబానికి వెంటనే 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.**

**-పెద్దకుమార్తె లక్ష్మీప్రసన్నకు ఆన్లైన్ లో భూమి ఎక్కించేవరకు పోరాడుతాం .**

**-సిపిఎం కేంద్ర కమిటీసభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ డిమాండ్.**






కడప , చిన్న చౌక్ , మార్చి -25-(తరణం విలేఖరి )- మార్చి 24వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామంలోని, భావనారాయణవీధి చేనేత నిండుకుటుంబాల ఆత్మహత్యల బాధితులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), కేంద్ర కమిటీసభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ.గఫూర్, సిపిఎం కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, సిపిఎం ఒంటిమిట్ట మండలం కార్యదర్శి కె.నరసయ్య, సిద్ధవటంమండల కార్యదర్శి పి.సురేష్ బాబులతో కూడిన సిపిఎం కడపజిల్లా బృందంకలసి బాధితులను ఓదార్చి , అండగా నిలుస్తామని వారికి ధైర్యంచెప్పి,జరిగిన ఉదంతం వివరాలు వారి కుటుంబ సభ్యులనుండి, స్థానిక ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. బాధితులవద్ద ఉన్న రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రెస్ తో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ.గఫూర్ సిపిఎం బృందానికి, అనేకమంది ప్రజలు వచ్చిచెప్పిన సమాచారం ప్రకారం వివరాలు వెల్లడించుతూ ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం, భావనారాయణవీధి, పాల చలపతి సోమశిల మునకప్రాంత వాసికి, ఒంటిమిట్ట మండలం, ఒంటిమిట్ట మండలం రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 2187/2 లో, ఖాతా నెంబర్ 1712 నందు, 3 ఎకరాల 10 సెంట్లు ప్రభుత్వంవారు పట్టా మంజూరుచేసిన దాన్ని, పాస్ బుక్ టైటిల్ ఇచ్చిన భూమిని, 2015లో పీఎం కిసాన్ యోజన పథకంకింద లబ్ధిదారుడైన భూమిని, ఒంటిమిట్ట మండలం పూర్వపు ఎమ్మార్వో గా పనిచేసిన శిరీష, పూర్వపు ఆర్డీవో గా పనిచేసిన వీరబ్రహ్మంకలిసి, వైసిపి నాయకుల భూకబ్జాలకు సహకరించినట్టుగాను, రెవెన్యూ రికార్డులు తారుమారు చేసినట్లుగాను, ప్రజలు సిపిఎం బృందానికి చెప్పకు వచ్చినట్లు వారు తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో వైసిపి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అనుచరుడు కట్టా నారాయణ, ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి అనుచరుడు జడ్పీ సుబ్బారెడ్డిలతో పూర్వపు ఎమ్మార్వో , పూర్వపు ఆర్డీవోలు అవినీతి డబ్బుకు ఆశపడి సుమారు 600 ఎకరాలకుపైగా ఒంటిమిట్ట మండలంలోని రెవెన్యూ రికార్డులలో పేదలభూములు తొలగించి, అనర్హులకు ఎక్కించారని ప్రజలు సిపిఎం బృందానికి చెప్పినట్లుగా వారు తెలిపారు. ఇందులో నిజంఎంతో కలెక్టర్ ఎంక్వైరీవేసి తేల్చాలని సి.ఎం. వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలోజరిగిన ఈ భూకబ్జా నిండుకుటుంబ ఆత్మహత్యలపై, సమగ్ర విచారణజరిపించి బాధ్యులైన అధికారులను, తన సొంతపార్టీ నాయకులపై కేసు నమోదుచేపించి పేదలపక్షాన ఉన్నట్లుగా తన విశ్వసనీయతను నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఇలాంటి ఉదాంతాలు మరిన్నిజరిగే అవకాశంఉన్నదని, దీనికి బాధ్యత వైసిపి ప్రభుత్వమే వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# జగన్ మోహన్ రెడ్డి విశాఖను గంజాయి రాజధానిగా మార్చాడు

**..మాజీ ఎమ్మెల్యే,టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద**



(అనకాపల్లి.మార్చి25,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 82వ వార్డు, విజయరామరాజు పేటలో టీడీపీ - జనసేన-బీజేపీ శ్రేణులతో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం పాత 1,2,33,34 మున్సిపల్ వార్డుల మూడు పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది,ఈ సందర్భంగా పీలా గోవింద మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం యువత కూటమి పార్టీలకు అండగా ఉండాలి టీడీపీ- జనసేన-బీజేపీ సంయుక్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైకాపా తొలగించిన పేదల పింఛన్లను పునరుద్దరిస్తాం,82వ వార్డు టీడీపీ ఇంఛార్జి పోలారపు త్రినాథ్ ఆధ్యక్షతన సమావేశం,టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయం రాష్ట్రాభివృద్ధికి చారిత్రాత్మక అవసరం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ,మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ,పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్,సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర,రాందాస్ గోవిందా, మాధవ్ శెట్టి నీలాబాబు, ఉమ్మడి పార్టీ నాయకులు అధిక స్థాయిలో పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల పౌర్ణమి కళ్యాణం

ఒంటిమిట్ట మార్చి 25 తరణం విలేఖరిఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ లు సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో, అరటి పీలకలతో, వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ వేదికను టీటీడీ నిర్వాహకులు అద్భుతంగా అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో ఆభరణాలతో అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. అనంతరం అర్చకులు పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము, విశ్వక్సేన ఆరాధన, కోదండ రామస్వామికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము, స్వామి, అమ్మవార్ల వంశవృక్షాలు, కన్యాదానము, మహా సంకల్పము, చూర్ణిక ,ప్రవర, కంకణ పూజ, కళ్యాణంలోని లగ్నఘట్టం, మహా మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తుండటంతో జగదభిరాముని పరమ పావనమైన కరముల మీద అర్చకులు అత్యంత భక్తి ప్రభక్తులతో కళ్యాణాన్ని వీక్షించుటకు వచ్చిన భక్తుల సాక్షిగా సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ గావించారు. ఈ సన్నివేశాన్ని భక్తులందరూ నేత్రానంతపర్వంతో తిలకించి తన్మయత్వంలో మునిగిపోయారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి కళ్యాణ ఘట్టంలో పాల్గొని వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కళ్యాణ అనంతరం టీటీడీ పర్యవేక్షకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోకడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా స్థాయి అధికారులు, ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, ఆలయ సూపర్డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ గంగులయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లి నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.

**ప్రచారం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు దేశాయ్ తిప్పారెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం.**

మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం మదనపల్లి మండలం కొత్తవారిపల్లి పంచాయతీ కాశీరావుపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని తెర తీశారు. మొదటి రోజు ఎన్నికల ప్రచారానికి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండిసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, వైస్ చైర్మన్ జింక చలపతి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, జడ్పిటిసి ఉదయ్ కుమార్, ఎంపిపి ఎర్ర బల్లి రెడ్డెమ్మ, వెలుగు చంద్ర, సిటీయం సర్పంచ్ ఆనంద పార్థసారథి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, కొత్త వారి పల్లి సర్పంచ్ మహేష్ బాబు, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, శశాంక్ రెడ్డి లు హాజరయ్యారు. ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా నాయకులంతా సమన్వయంతో ప్రచార కార్యక్రమానికి హాజరై పార్టీ శ్రేణులకు మరియు నియోజకవర్గ ప్రజలకు పార్టీ ఐక్యత ను చాటేలా సందేశాన్ని చాటారు. మే నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ఓటు వేసి గెలియించాలని కోరడం జరిగింది. అదేవిధంగా గత ఐదు సంవత్సరాల జగనన్న పాలన లో పేదల కు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల ను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతిగా సంక్షేమానికి పెద్ద పీట వేయడం తో పాటు అభివృద్ధి కి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి నవరత్నాల పేరుతో లబ్ధి చేకూర్చిన ఘనత వైఎస్ఆర్సిపి దేనని గుర్తు చేశారు. మేలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నకు మరో అవకాశం ఇవ్వడంతో పాటు, శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ఆర్సిపి మాత్రమే అన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా డిబిటి పద్ధతిలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. షమీమ్ అస్లాం మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన రెండు పేజీలు మేనిఫెస్టోను వంద శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి ప్రతి గ్రామానికి నియోజక వర్గంలో జరిగిన మంచిని ప్రజలు గుర్తించి, ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో వైకాపాను ఆదరించాలని విన్నవించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి క్రైస్తవ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు, కౌన్సిలర్ ముబీనా సలీమ్, దండు కరుణాకర్ రెడ్డి, వైసిపి నాయకులు వలసపల్లి నాగరాజు రెడ్డి, తట్టి నాగరాజు రెడ్డి, సిద్దల వేమారెడ్డి, కొత్తపల్లి సచివాలయ కన్వీనర్ మహేష్ బాబు, వైసిపి పార్టీ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, సింగల్ విండో అధ్యక్షులు, జడ్పీటీసీలు ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ వార్డు మెంబర్లు, జేసిఎస్ కన్వీనర్లు, వైసిపి పార్టీ అనుబంధ సంఘాలు, కన్వీనర్లు, గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కారకులైన రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మేడా విజయ శేఖర్ రెడ్డి**







ఒంటిమిట్ట మార్చి 25 తరణం విలేఖరి లక్ష్మీ ప్రసన్నకు ఆర్థిక సహాయం చేసి జీవితంలో స్థిరపడే వరకు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి బాధ్యత తీసుకుంటారని భరోసా ఇచ్చారు. శనివారం రోజున ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కార్మికుడు పాల సుబ్బారావు, ఆయన భార్య పాల పద్మ, కూతురు పాల వినయ ఆత్మహత్యకు పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే సోమవారం తెలుగుదేశం రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) వారి ఇంటికి వెళ్లి వారి కుమార్తెని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటన నాకు చాలా బాధను కలిగించిందని వారిపేరుతో ఉన్న 3 ఎకరాల భూమిని ఒంటిమిట్ట రెవిన్యూ అధికారులు ఆన్లైన్ లో ఇతరుల పేరుతో మార్చారని అప్పుల బాధతో సదరు భూమిని అమ్ముకోవాలని ప్రయత్నిస్తే కుదరలేదని దానితో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు సూయిసైడ్ నోట్ రాసినట్టు తెలిసిందన్నారు.పాల సుబ్బారావు పేరుతో ఉన్న భూమిని లంచం తీసుకొని ఇంకొకరి పేరుతో మార్చి ముగ్గురి మరణానికి కారణమైన రెవిన్యూ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే రెవెన్యూ అధికారులు 2017 లోనే ఈ భూమి రికార్డుల్లో వారి పేరు లేదని వాంగ్మూలం ఇచ్చారని కానీ 2018-19లో పలుమార్లు రైతు బందు కూడా వారి అకౌంట్లో పడిందని 2017 లోనే వాళ్ల పేర్లు వాళ్ల పేర్లు వాళ్ల పేరుమీద భూమి లేకుంటే 2018-19 లో రైతు బందు ఎలా పడిందని ప్రశ్నించారు. ఈ మరణాలపైన పోలీస్ యంత్రాంగం సంపూర్ణ విచారణ చేసి కారకులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భోగా శంకరయ్య, (వ్యాపారవేత్త), చింత గింజల సుబ్రమణ్యం (వ్యాపారవేత్త), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి మరియు మాజీ సర్పంచ్ గంజి సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగముణి రెడ్డి, చేపూరి బాలాంజనేయులు, జింక శివ, ఎమ్ వి రమణ మామిళ్ళ శ్రీహరి, అవారు మహేంద్ర పలుకూరి దత్తాత్రేయులు, జింక ఓబులేసు, భాస్కర్ రెడ్డి, తులసి దిలీప్ కుమార్, రాము యాదవ్, బావనాసి దాస్, కడప సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, ప్రతాప్ రెడ్డి, సత్య చీనేపల్లి హరీష్, సాతపల్లి వెంకీ, ఎల్లమ్మరాజుపల్లి శ్రీనివాసులు రెడ్డి, చుక్క కొండయ్య, మండెం నాగరాజు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లు పంపిణీ

## కడప, చిన్నచౌకు, మార్చి- 2లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లు పంపిణీ



కడప, చిన్నచౌకు, మార్చి- 25-( తరణం విలేఖరి)-కడప నగరంలోని కాగితాలపెంటలోఉన్న కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో పవిత్రమైన రంజాన్ మాసోత్సవాలను పురస్కరించుకొని లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆబిద్, డాక్టర్ రబ్బాని, డాక్టర్ ఇర్ఫాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. దాదాపు 200 మందికి 17 రకాల నిత్యవసర సరుకులతో రంజాన్ రేషన్ కిట్లు పంపిణీచేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ మౌల్వి ఖాజి,4 షేక్ మహమ్మద్ అలీ రషది, ప్రెసిడెంట్ మౌలానా హాఫీజ్ అస్గర్ అలీ, ముస్లిం ప్రముఖులు మౌలానా నూరుల్లా, మౌలానా బషీర్ సాబ్, ముఫ్తీ గౌస్ అహ్మద్ సాబ్, మౌలానా షాజాద్ హుసేని, హాఫీజ్ ఖాజి సిరాజ్ బుఖారి, యువ సోషల్ వర్కర్లు అక్రమ్, చాంద్ బాషా, ఖదీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. 5-( తరణం విలేఖరి)-కడప నగరంలోని కాగితాలపెంటలోఉన్న కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో పవిత్రమైన రంజాన్ మాసోత్సవాలను పురస్కరించుకొని లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆబిద్, డాక్టర్ రబ్బాని, డాక్టర్ ఇర్ఫాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. దాదాపు 200 మందికి 17 రకాల నిత్యవసర సరుకులతో రంజాన్ రేషన్ కిట్లు పంపిణీచేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ మౌల్వి ఖాజి,4 షేక్ మహమ్మద్ అలీ రషది, ప్రెసిడెంట్ మౌలానా హాఫీజ్ అస్గర్ అలీ, ముస్లిం ప్రముఖులు మౌలానా నూరుల్లా, మౌలానా బషీర్ సాబ్, ముఫ్తీ గౌస్ అహ్మద్ సాబ్, మౌలానా షాజాద్ హుసేని, హాఫీజ్ ఖాజి సిరాజ్ బుఖారి, యువ సోషల్ వర్కర్లు అక్రమ్, చాంద్ బాషా, ఖదీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు నాయకుల సమన్వయంతో చంద్రబాబు పర్యటనను జయప్రదం చేద్దాం.

## రౌండ్ టేబుల్ సమావేశంలో ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ భాషా పిలుపు.



మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )ఈ నెల 27వ తేదిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి పర్యటన ను పార్టీలు, నాయకుల సమన్వయం తో జయప్రదం చేద్దామని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష నివాసం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ శ్రేణులకు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయడంపై అయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జంగాల శివరాం రాయల్, టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిది అర్జె వెంకటేష్, టిడిపి మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్, ఎస్ ఎం రఫీ, బీసీ సెల్ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మెన్ నాదెళ్ల విద్యాసాగర్, రాజన్న, మధు బాబు, పెంచుపాడు స్వామి, అరుణ్ తేజ, బాబ్జాన్, దుర్గ ప్రసాద్, నీలకంఠ, మల్లికార్జున నాయుడు, వైశ్యా బ్యాంకు రమణ, పఠాన్ ఖాదర్ ఖాన్, నాగూర్ వలి, షం షీర్, ఇంతియాజ్, గిరీష్ తో నియోజకవర్గం లో మండలాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ నియోజక వర్గం లో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల సమన్వయం తో నాయకులు, కార్యకర్తలు సహకారం తో అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన ను విజయవంతం చేసి సమాజానికి మంచి సంకేతం పంపాలన్నారు. ఈ విషయం లో పార్టీ ల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రావాలని కోరారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎన్నికల సమరంలో భాగస్వాములై విజయానికి సారధులు కావాలన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతు తెలుగు యువత యావత్తు చంద్రబాబు పర్యటనకు యువతను, విద్యార్థులను, నిరుద్యోగులను సమాయత్తం చేసి జయప్రదం చేయాలని కోరారు. బాబు తోనే భవిష్యత్తు ఉంటుందన్న విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించాలన్నారు. ఈ కార్యక్రమానికి జన సమీకరణకు ఏ స్థాయిలో ఎక్కడికక్కడ నిమగ్నం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేత భూదాహానికి చేనేత కుటుంబం బలి.

## సహకరించిన రెవిన్యూ అధికారుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.

## టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు డిమాండ్.



మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) వైసీపీ నేత భూదాహానికి చేనేత కుటుంబం బలి కావడం జరిగిందని, ఇందుకు సహకరించిన రెవిన్యూ అధికారుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం టిడిపి బీసీ సెల్, రాష్ట్ర అధికార ప్రతినిధి, పద్మశాలి (చేనేత) సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గుత్తికొండ త్యాగరాజు డిమాండ్ చేశారు. రాజంపేట పార్లమెంట్, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరానికి చెందిన పాల సుబ్బారావు, పాల పద్మావతి, వీరి కుమార్తె వినయ లు చేనేత రంగానికి చెందిన చేతి మగ్గం ఆధారంగా కుటుంబాన్ని పోషించు కునేవారని వెల్లడించారు. వీరికి ఒంటిమిట్ట పరిధిలోని హైవే పక్కన 3.10 ఎకరాల భూమిపై వైసీపీ పెద్దలు కన్ను పడి రెవిన్యూ అధికారులతో కొమ్మక్కై అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని తెలుసుకుని, తమ భూమి ఎవిధంగా అన్యా క్రాంతం చేస్తారని పలుమార్లు రెవిన్యూ అధికారులను సంప్రదించి అడిగిన పేద వాడైన పాల సుబ్బారావు మాటను పట్టించుకోక పోవడం తో వారి కుటుంబం బలి కావలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన కు కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు సోమల వెంకట సుబ్బయ్య, సంఘ నాయకులు గుత్తి శ్రీరాములు, ఆమంచి మురళి, సుధా రెడ్డిశేఖర్, గుత్తి రాజా, ఆమంచి రెడ్డప్ప, మంచి మధు, ఊట్ల శంకర నారాయణ, రామకృష్ణ, రామ్మూర్తి, గోపాలు, రెడ్డప్ప లు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థ నందు హోళీ రంగుల కేళి.



మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో హెూలీ పండుగ సంబరాలు సోమవారం చిన్నారులు మరియు వృద్ధులు ఎంతో ఉత్సాహంగా జరుపు కున్నారు. వెలుగు ప్రాంగణమంతా వివిధ రంగులతో హెూలీ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది, చిన్నారులు మరియు వృద్ధులు రంగులు చల్లుకుంటూ మిఠాయిలు ఒకరికొకరు తినిపించు కొంటూ ఆనందంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ హెూలీ పండుగ విశిష్టతను పంచుకుంటూ, హెూలీ అంటే రంగులను, రంగుల గుణాలనను, ఒకరికొకరు రంగులు చల్లుకోవడం అంటే ఒక్కొక్కరిలోని మంచి గుణాలని మనం స్వీకరించడం మరియు వ్యాపింప జేయడమని వివరించారు. మిఠాయిలు మధురతకు గుర్తు అని చాల చక్కగా అందరికి తెలిపారు. హెూలీ పండుగను ఎంతో ఆనందంగా, అర్ధవంతంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమం లో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ భాగ్యలక్ష్మీ , ప్రిన్సిపాల్ లీనా కుమారి, చిన్నారులు మరియు వృద్దులు , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన రజక సంఘం నాయకులు....



అన్నమయ్య మార్చి 25( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ఎస్ ఎన్కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి దుశ్యాలవ, పూలమాలతో సత్కరించి పలు విషయాలపై చర్చించి వారి సంపూర్ణ మద్దతుని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదుఅయ్యారు సంవత్సరాలాగా వైసిపి ప్రభుత్వం సృష్టిస్తున్నబిఅరాచకాలను ప్రజల కు వివరించి టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు .కడప జిల్లా రజక సంఘం అధ్యక్షులు రవి, అన్నమయ్య జిల్లా రజక సంఘం అధ్యక్షులు టి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు రమణ,బి కార్యదర్శి వి.శ్రీనివాసులు,నటశేఖర, బాలరాజు,రెడ్డయ్య,చంద్ర, సహదేవ,కుమార్,ఆంజనేయులు, సూరి,లక్ష్మీనారాయణ,వెంకటేష్,ఎం. సుబ్రహ్మణ్యం,సీ సీ పల్లె సురేంద్ర, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.....

# వేసవి దృష్ట్యా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి

## మున్సిపల్ కమీషనర్ వాసు బాబు

అన్నమయ్య మార్చి 25 (తరణం బ్యూరో )అన్నమయ్య జిల్లాలోరాయచోటి మున్సిపాలిటీ నీటి సరఫరా వెలిగిళ్ళు స్కీమ్ ఇంటెక్ వెల్ ఎగువ గొట్టివీడు మంచినీటి శుద్ధి కేంద్రాన్ని కమీషనర్ వాసు బాబు పరిశీలించారు.వెలిగిళ్ళు ఇంటెక్ వెల్ నందు మోటర్ల పని తీరు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్ లు పరిశీలించారు.గొట్టివీడు నీటిశుద్ధి కేంద్రం లో నీటి శుద్ధి పై ఆరా తీశారు.క్లోరిన్,ఆలమ్ వంటి నీటి శుద్ధి పదార్థాలు సరైన మోతాదులో వాడాలని సిబ్బందికి సూచించారు.వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం కలగకుండా పక్కా ప్రణాళిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ప్రజలకు అందించే నీటి శుద్ధి ప్రక్రియ లో నిర్లక్ష్యం గా ఉంటే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు ఈయన వెంట మున్సిపల్ %ాజు% ృష్ణా రెడ్డి,మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,వెలిగిళ్ళు వాటర్ స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దక్షిణంలో 27న ప్రచార శంఖం పూరిద్దాం...

## హాజరుకానున్న వై.వి సుబ్బారెడ్డి,మంత్రి బొత్స దంపతులు

## ..సమన్వయ కమిటీ సమావేశంలో

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



(విశాఖపట్నం.మార్చి25, తరణం ప్రతినిధి)దక్షిణ నియోజకవర్గంలో వైసిపి ఎలక్షన్ ప్రచార శంఖం ఈనెల 27వ తేదీ బుధవారం మోగించనున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.బుధవారం శ్రీ వినాయకుని రోజున ఆనవాయితీ ప్రకారం 35వ వార్డు పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ ఆలయం నుండి ఎలక్షన్ ప్రచారం ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర వైసిపి ఇంచార్జ్ పెద్దలు, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ,బొత్స ఝాన్సీ హాజరు కానున్నారు. ఈ మేరకు అశిల్ మెట్ట ఎమ్మెల్యే కార్యాలయం లో దక్షణ పార్టీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ ప్రచార కార్యక్రమానికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.35 వార్డులో వైసీపీ అధ్యక్షుడు కనకారెడ్డి నేతృత్వంలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభిస్తామన్నారు. అలాగే వార్డుకి మూడు రోజులు చొప్పున 14 వార్డులు భారీ ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా యువతని భాగస్వాములు చేస్తూ బైక్ ర్యాలీ ప్రతి వార్డులో ఘనంగా జరుగుతాయన్నారు.తన ప్రచారంతోపాటు వార్డు కార్పొరేటర్లు,అధ్యక్షులు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం కొనసాగుతాయి అన్నారు.మే 10వ తేదీ వరకు దక్షిణ నియోజకవర్గం అన్ని వార్డులలో ప్రచారం విస్తృతంగా జరుగుతాయన్నారు. జగన్మోహన్ రెడ్డి చూపిన బాటలో ఐదేళ్లు నిత్యం ప్రజలతోనే ఉన్నామన్నారు. ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం, వారంలో 40 పేషెంట్లను కలిసి ఆర్థిక సాయంతో పాటు భరోసా కల్పించామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం ప్రజలకు చేరువ చేశామన్నారు.ఓటు అడిగే హక్కు మనకి మాత్రమే ఉందని,ఇప్పటికే తటస్థంగా ఉన్న కుల సంఘాలు నాయకులతో కలిస్తే వారు చూపించే ఆప్యాయత పలకరింపు చూస్తే కొండంత ధైర్యాన్ని ఇచ్చాయన్నారు. వైసీపీ 175 నియోజకవర్గాల్లో గెలుపు లో మొట్టమొదటి స్థానంలో నిలిచేది దక్షిణం నియోజకవర్గం అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీనగర్ కాలనీలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వాటర్ వర్క్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి పొదుపు కార్యక్రమంలో పాల్గొన్న..కాలనీ అధ్యక్షులు

## బేరి రామచందర్ యాదవ్






శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిది):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీ లో హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల మండలి నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవం 2024 (శాంతి కోసం నీరు) కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నీటిని పొదుపుగా వాడుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ ప్రపంచంలో మానవ మనుగడకు అత్యవసరమైనది ఏదైనా ఉంది అంటే అది నీరు అని గుర్తు చేశారు. నీటిని వృధాగా పోనీయకుండా మనం పొదుపుగా వాడుకొంటే భావితరాలకు మనం మేలు చేసిన వాళ్ళం అవుతామని అన్నారు. నీటిని సంరక్షించడం మన బాధ్యత అని అన్నారు. మన దైనందిన జీవితాలలో ముఖ్యంగా పళ్ళు, స్నానం, పాత్రలు కడగడం, వంటి వాటికి నీటిని వినియోగించాలి అని అన్నారు. మీరు అవసరం లేనప్పుడు నల్లా అను ఆఫ్ చేయాలి. మొక్కలకు నీళ్లు పట్టేటప్పుడు, వెహికల్స్ కడిగేటప్పుడు పైపుతో కాకుండా బకెట్లలో నీరు తీసుకొని కడగాలని అన్నారు. రాబోయే తరాలకు మనం నీటిని అందించాలంటే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలి అని అన్నారు. నీటిని నిల్వచేసే అన్ని పనులను చేయాలి, మనందరం ఈ నీటి ఎద్దడిని కలిసి మెలసి ఎదుర్కోవాలని అన్నారు. నీటిని సంరక్షిద్దాం భూమిని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంపై కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలో నీటి పొదుపు కోసం ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి నీటి పొదుపు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో జయశంకర్, ఈ కుమార్ ముదిరాజ్, కాంట్రాక్టర్ శేషు, రాజు నాయక్, రమేష్ నాయక్, పుష్పం మా రెడ్డి, శివమ్మ, అమ్మ, శివలీల, నీలమ్మ, కమలమ్మ, జంగమ్మ,, నరేష్, బాలస్వామి, ఎండి సిరాజ్, నాగిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలోపాల్గొన్న..చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

## రామన్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..వి.జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 300 మంది బీఆర్ఎస్, బీజేపీ, మైనారిటీ కాంగ్రెస్ లో చేరిన హనీఫ్, హమీద్ కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్ ఎండి యాకూబ్, నాగేష్, ఎం.శ్రీనివాస్, కే.ప్రశాంత్, సిహెచ్ రణధీర్, గౌతమ్, అరుణ్ కుమార్, వంశీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిళలు శ్రావణి, పార్వతి, కవిత ఈరోజు బీఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేస్తుందని, శేరిలింగంపల్లికాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడు కుంటానని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటాం అని, ప్రతి కార్యకర్త అండగా ఉంటాం అని, అభివృద్దే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతం అని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి..మాట్లాడుతూ ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీలు పోటీకి ముందే చతికిలపడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా, జీవితాంతం ప్రజా సేవకే అంకితం చేసాం, పార్లమెంట్ వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేసారి. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదం ఈసారిబలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా అందిద్దాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు నాయకులు, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్. జి.రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్లవారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్..అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి):భరత్ నగర్ ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ పక్కన నూర్ ఏసీ కన్వెన్షన్ హాల్ లో గొల్ల భారతి గొల్ల చంద్రుడు యాదవ్ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి గొల్ల హరికృష్ణ యాదవ్ తో కర్నూలు వాస్తవ్యులు పదాల విజయం, పదాల సత్యనారాయణ రావు యాదవ్ ల ఏకైక పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పావని యాదవ్ వివాహము, మార్చి 24, 2024 ఆదివారం జరిగినది. వివాహ మహోత్సవానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన వధూవరులను చిలకా గోరింక లాగా నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ కలిసి ఉండాలని ఎన్ని కష్టాలు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఒకరికొకరు తోడుగా నీడగా నిలవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, భేరీ ఆంజనేయులు యాదవ్, మండలి రాధాకృష్ణ యాదవ్, ప్రసాద్ యాదవ్, చీపిరి యాదయ్య యాదవ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ గోదా నరేందర్ యాదవ్, మధు యాదవ్, బేరి రఘు యాదవ్, నందకుమార్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, పాములేటి యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు యాదవ్, కృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం అధ్యక్షులు కిట్టు యాదవ్, బాల్ రెడ్డి, శంషాబాద్ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఒరుగంటి వెంకటేష్ యాదవ్, సతీష్, రామ్ రెడ్డి, అరవింద్ యాదవ్, బబ్లు యాదవ్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బోడ్డోని కుంట దుర్వాసన నిబారిస్త

## శాంతి నగర్ కాలని వాసులకు చైర్మన్ రజురా సత్యం హామీ



ఖానాపూర్ మార్చ్25(తరణం.బ్యూరో)ఖానాపూర్ పట్టణం శాంతి నగర్ కాలనీలోని బోడ్డోని కుంట దుర్వాసన రాకుండా అడ్డుకొని కాలని వాసులకు.మెలుచేస్తనని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం హామీ ఇచ్చారు మున్సిపల్ సిబ్బంది చేడ్రైనేజీ మురికి కాలువాలను పరిశీలించి కుంటలోకి మురికి నీరు వచ్చి నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని మొదటగా మురికి కాల్వాల నీరు కుంటలోకి రాకుండా వేరే దిశగా నీటిని మల్లిస్తామని ఎవరైనా కుంటలో వ్యర్థాలు చెత్తాచెదారం వేస్తే మున్సిపాలిటీ కార్యాలయంలో లేదా తమకు తెలియజేస్తే మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు కుర్మా శ్రీనివాస్ జన్నరపు శంకర్ పరిమి సురేష్ షబ్బీర్ పాషా మున్సిపల్ కమిషనర్ మనోహర్ సలీం ఖాన్ శాంతి నగర్ కాలనీ వాసులు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారుబి

# అమీన్ పూర్ లో జిల్టిక్స్ టెక్ లాబ్ ను ప్రారంభించినచైర్మన్ తుమ్మల పాండురాంగారెడ్డి





పఠాన్ చేరు, మార్చి 25 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో జల్టిక్స్ టెక్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐటీ ఆఫీస్ ను ప్రారంభించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మొట్టమొదటి ఐటి కంపెనీని ప్రారంభించినందుకు గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, కార్యకర్తలు, కంపెనీ సిబ్బంది,, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించిన చల్ల నర్సింహ రెడ్డికి ధన్యవాదాలుతెలిపిన..నల్ల సంజీవరెడ్డి



శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డిని నియమించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డికి, టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ కు, డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డికి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కి నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన నల్ల సంజీవ రెడ్డి.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మల్లన్న కళ్యాణ మహోత్సవంలోపాల్గొన్న బీసీ..అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్






శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలో గల గంగారం శ్రీ మల్లికార్జున దేవస్థానంలో మల్లన్న కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయన మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, వై శ్రీనివాస్ యాదవ్, వై రాజేష్ యాదవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న..రఘునాథ్ యాదవ్ కుటుంబ సభ్యులు



శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ యాదవ్ జన్మదిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో రఘునాథ్ యాదవ్ ని కుటుంబ సమేతంగా ఇంటికి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముడి లాంటి రేవంత్ రెడ్డికి లక్ష్మణుడి లాంటి తమ్ముడు రఘునాథ్ యాదవ్ అని అన్నారు. అనంతరం సీఎం రఘునాథ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్ తో పాటు ఆయన సతీమణి రాజేశ్వరి, కూతురు అశ్విక, కుమారుడు హితన్స్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవంలోప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..

## వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మార్చి 25 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలిత నాగేశ్వర్ దేవాలయ ప్రథమ వార్షికోత్సంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో పోల కోటేశ్వర రావు గుప్త, వీరబొమ్మ శ్రీనివాస్ గుప్త, రవి కుమార్ నాయి, సురేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త, హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్, కృష్ణ, శ్రీను, రా మహిళాలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సేవా గుణాన్ని కలిగి ఉండాలి




బ్రహ్మంగారి మఠం, మార్చి 25(తరణం విలేఖరి) : మండలంలోని నరసన్న పల్లె గ్రామంలో ఏడు రోజులు పాటు శ్రీ యోగివేమన యూనివర్సిటీ అనుబంధ కళాశాల అయినా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ స్పెషల్ క్యాంపస్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కిరణ్, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ మాధవరెడ్డి మరియు ఎస్.కె. వల్లి వీరి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రత పట్ల విద్యార్థులు అందరూ ప్లాస్టిక్ వాడకంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం, దానివల్ల కలిగే లాభ నష్టాల గురించి వివరించడం జరిగింది. మొక్కలను నాటడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించి, ఓటర్ అవేర్నెస్ గురించి ఓటు నమోదు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. చివరి రోజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు సేవాభావము క్రమశిక్షణ అలవాటు చేసుకున్నప్పుడే మనం చదువుకున్న చదువుకు అర్థం ఉంది. విద్యార్థులు తమ నిత్య జీవితంలోనే సేవ భావాలను అలవర్చుకోవాలని సేవ గుణాన్ని కలిగి ఉండాలని ఎవరికైనా సమస్య వస్తే కలిసికట్టుగా వారికి తోడ్పడాలనిసూచించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా మంచి మంచి అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకవచ్చు అని వారు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో మట్టి రోడ్లా..!

## -ప్రజల మొహాన దుమ్ము కొట్టి అధికారులు దుమ్ము దులుపుకుంటున్నారా..?
## -పేద బ్రతుకులు అంటే అధికారులకు అంత నిర్లక్ష్యమా
## -మట్టి రోడ్లు ఎవరి లబ్ధి కొరకు






కడప మార్చి 25 (తరణం బ్యూరో)కడప పట్టణం మున్సపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చి దశాబ్దాలు గడుస్తున్న సౌకర్యాలు మాత్రం అర్ర కొర్ర గా ఉన్నాయి తప్ప ఏమాత్రం కార్పొరేషన్ స్థాయికి లేవు. ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి కడపను విస్తృత పరచాలని ఉద్దేశంతో చుట్టుపక్కల ఉన్న పంచాయతీలను కలుపుతూ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మార్చారు. కార్పొరేషన్ గా మారింది కానీ ఎలాంటి సౌకర్యాలలో అభివృద్ధి కనపడలేదు. డ్రైనేజీ వ్యవస్థ కనుచూపుమేరలో లేదు. సైడ్ కాలువలు గాని పట్టించుకున్న నాథుడే లేదు వాటర్ సదుపాయం కూడా ఆ రోజుల్లో ఉన్నవి తప్ప కొత్తగా ఏర్పరిచింది ఏమీ లేదు. కార్పొరేషన్ పరిధిలో ఏ ఒక్క రోడ్డులో కూడ మట్టి ఉండకూడదు అని మట్టి చెత్త వేసిన వారిపై జరిమానాలు విధిస్తూ మీరు మట్టి రోడ్డు వేయడమేంటి. మట్టి ఉండకూడదు అన్న నానుడి తప్ప మట్టి రోడ్లకే శ్రీకారం చుట్టారు సిమెంట్ రోడ్లు వేయాలి కానీ మట్టి రోడ్లు వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఈ మట్టి రోడ్లు ఎవరి అవసర కోసం ఎవరి లబ్ధి కోసం కాంట్రాక్టర్ లబ్ధి కోసమా ,ఎలక్షన్ల లబ్ధి కోసమా అన్నది ప్రశ్నార్థకం. ఒకప్పుడు మట్టి రోడ్లు ఊర్లను కలుపుతూ 30 సంవత్సరముల క్రితం వేసేవారు తర్వాత పంచాయతీ పరిధిలో కూడా ఇప్పుడు సిసి రోడ్లు వేస్తున్నారు కానీ మట్టి రోడ్లు ఊర్లలో కానీ పల్లెల్లో కానీ వేయడం లేదు, అలాంటి మట్టి రోడ్లు కార్పొరేషన్ పరిధిలో వేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వచ్చేది ఎండా కాలం అని తెలిసి కూడా ఎండాకాలంలో వేడిగాలులకు మట్టి తోడై ఇండ్లలోకి వస్తదని అధికారులకు తెలియదా..! వాహనాలు పోవాలంటే దుమ్ముతో ఇబ్బంది పడతారని తెలిసి కూడా మట్టి రోడ్డు వేస్తున్నారంటే ఇది అధికారుల నిర్లక్ష్యమే అని ప్రజలు వాపోతున్నారు. కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు చెత్త పన్ను వాటర్ పన్ను కరెంటు చార్జీలు అన్నీ కూడా కార్పొరేషన్ పరిధిలో వసూలు చేస్తూ కనీసం సిసి రోడ్లు కూడా వేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నది వాస్తవం. ఎలక్షన్ కోడ్ ఉన్న మట్టి కి పర్మిషన్ ఇచ్చి మట్టి ( గ్రావెల్) రోడ్డు వేస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వై ఎస్ ఆర్ సి పి లో చేరిన యువకులు



రాజంపేట.మార్చి.25 (తరణం ప్రతినిధి) ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంతాలు నచ్చి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి నాయకత్వ తీరు మెచ్చి యువ నాయకులు ఆకేపాటి సాయి భరత్ రెడ్డి సమక్షంలో చేరారు. సోమవారం రాజంపేట పట్టణంలోని ఆకే పాటి భవన్ లో సాయి భరత్ రెడ్డి 60 మంది యువకులకు కండువా కప్పి స్వాగతం పలికారు.పార్టీలో చేరినవారిలో నరసింహారెడ్డి, వినోద్,సన్నీ,ప్రణయ్,పోలి మహేష్, కొంక నరహరి, రాజశేఖర్ మహేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 న మదనపల్లి లో చంద్రబాబు పర్యటన.

## విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు.
## టిడిపి జనసేన బిజెపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా.



మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )ఈ నెల 27వ తేది న టిడిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి కు సాయంత్రం 5 గంటలకు చేరుకొంటారని టిడిపి జనసేన బిజెపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ప్రకటించారు. సోమవారం సాయంత్రం అయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సాయంత్రం 6.30 గంటల వరకు బెంగుళూరు బస్టాండ్ లో జరిగే ఇఫ్తార్ విందు లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం 6.45 నిమిషాలకు బహిరంగ సభ ప్రారంభమవుతుందన్నారు. కావున నియోజకవర్గం నలువైపుల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత ఏడాది ఆగష్టు 4 వ తేదిన చంద్రబాబు పర్యటన లో జరిగిన అపస్రుతులను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి అది నేత కు సంతోషం కలిగించే విధంగా అందరూ సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు కలిసి జయప్రదం చేయాలన్నారు. మదనపల్లె నియోజకవర్గం తిరిగి టిడిపి కి కంచు కోట అనే సాంకేతన్ని ఇచ్చి మదనపల్లె జిల్లాను పార్టీ అధినేత అమలు చేసే విధంగా అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎస్ ఎం రఫీ, నీలకంఠ,విద్యా సాగర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్నది తెదేపా ప్రభుత్వమే

## -పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, మార్చి 25(తరణం విలేఖరి) : మండలంలోని నాగిశెట్టి పల్లె పంచాయతీ పరిధిలోని యన్ గొల్లపల్లె, ఆరోగ్య నగర్, సహాయక నగర్, ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో పుట్టా సుధాకర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రానున్నది తెదేపా ప్రభుత్వమేనని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. అనంతరం చిన్ని క్రిష్ణ ఆధ్వర్యంలో 80 కుటుంబాలు, మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, జనసేన మల్లోత్రా, మిల్లు శ్రీను, తెదేపా బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ యాదవ్, మాజీ ఎంపీపీ సుబ్బారావు, పొడపాటి లక్ష్మీ నాయుడు, పొడపాటి భీమ్ నాయుడు, పొడపాటి వెంకటేష్ (చంద్రబాబు), మల్లి ఓబులేష్ యాదవ్, పొడపాటి వెంకటరమణ, సురేష్, సాంబశివారెడ్డి, పూజా శివ యాదవ్, నాగిపోగు గంగయ్య, బోయపాటి సుమన్, రవి, ప్రభాకర్ తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారావు కుటుంబం మృతికి రెవెన్యూ అధికారులే కారణం

## పూల భాస్కర్



రాజంపేట.మార్చి.25 (తరణం ప్రతినిధి) మాధవరం లో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకుని మృతి చెందడానికి రెవెన్యూ అధికారులే కారణమని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పూల భాస్కర్ పేర్కొన్నారు. కానీ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆయన కుటుంబం మృతి చెందినట్లు ఓ వర్గం పక్క దారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సోమవారం పూల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాధవరం లోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బారావు తండ్రి పేరుతో ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు ఇతరుల పేరిట బదలాయించలేదా.., అది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సుబ్బారావు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగడం వాస్తవం కాదా అన్నారు. సుబ్బారావు కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి స్థానికులు చెబుతున్న వాస్తవాలు వింటే ఆవేదన కలుగుతోందని అన్నారు. భూదాహంతో ఓ నిండు కుటుంబాన్ని బలి తీసుకున్న అక్రమార్కులపై వెంటనే చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి, సుబ్బారావు కుమార్తె చదువులకు ప్రభుత్వం సహకరించి ఆ కుటుంబంపై ఉన్న అప్పుల ఒత్తిడి నుంచి కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. సుబ్బారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజంపేట పట్టణ అధ్యక్షులు కనిశెట్టి నరేష్, ఒంటిమిట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియా కేంద్రంగా మార్చేశారు

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట.మార్చి.25 (తరణం ప్రతినిధి)సైకో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మార్చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన ఆ మూలాలన్నీ జగన్మోహన్ రెడ్డి పాలన తీరు తెలిపేలా ఉంటున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన కిల్లికొట్టులోకి వెళ్లిన గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం విక్రయించే నాసిరకం మద్యం తాగడంతో పలువురు పేదలు కూడా మరణించారన్నారు.అదేవిధంగా కొంతమంది రోజువారి కూలీలు ఇల్లు పోగొట్టుకుని రోడ్డున పడ్డారని ఆరోపించారు. గంజాయి డ్రగ్స్ తో కోట్ల రూపాయలు దోచుకోవాలని ఉద్దేశంతో జగన్ ఒక ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసుకొని పాఠశాల పిల్లల నుంచే విద్యార్థులను యువతను టార్గెట్ చేసుకొని వారిని గంజాయి డ్రగ్స్ కు అలవాటు చేస్తున్నారని తెలిపారు.ఇటువంటి ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి రాష్ట్రం నుంచి తరిమి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

26.03_Thur-Tharanam 1-8.qxd 3/25/2024 7:15 PM Page 7



# అటవీ భూముల్లో రాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలు..

## అటవీ శాఖ అధికారులతో అండదండలతో తెల్ల రాయి తవ్వకాలు..



నెల్లూరు మార్చి 25(తరణం బ్యూరో )సైదాపురం మండలంలో యధేచ్ఛగా తెల్లరాయి తరలిపోతోంది... అక్రమ రవాణా విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.దీంతో విలువైన ఖనిజం సరిహద్దులు దాటిపోతోంది. ఈ క్రమంలో భాగంగా చాగణం, చాగణం రాజుపాళెం గ్రామాల్లో ఉన్న అటవీ భూముల్లో రాత్రి వేళల్లో అక్రమార్కులు యంత్రాల సాయంతో తెల్లరాయిని తవ్వేస్తున్నారు.సైదాపురం మండలంలోని చాగణం,చాగణం రాజుపాళెం గ్రామాల పరిధిలో ఉన్న అటవీ భూములను కొందరు అక్రమార్కులు కొల్లగొడుతున్నారు.. గుట్టుచప్పుడు కాకుండా యంత్రాల సాయంతో భూములను తవ్వి తెల్లరాయిని వెలికి తీస్తున్నారు. ఈ తంతు గత కొద్ది రోజులుగా జరుగుతోంది.. కేవలం పనులు రాత్రి వేళల్లోనే చేస్తున్నారు. ఉదయం సమయాల్లో ఆ ప్రాంతాల్లో ఎవరూ ఉండడం లేదు. రాత్రి వేళల్లో తవ్విన రాయిని గుట్టలుగా ఉంచి ఏదో సమయంలో రవాణా చేస్తున్నారు.. చేస్తున్నారు.ఈ విషయం అటవీ అధికారులకు తెలిసినా మిన్నుకుండిపోయారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.ఇప్పటికే మండలంలోని వివిద ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములనుండి యదేచ్ఛగా తెల్లరాయి తరలిపోయింది. అటవీశాఖ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు విధులకు హాజరు సక్రమంగా రావడం లేదని గ్రామస్తులు చెవులు కొరుక్కుంటున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా వెలికి తీసిన తెల్లరాయి రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పకడ్బందీగా ఓటరు సహాయక కేంద్రాల ఏర్పాటు

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు మార్చి 25(తరణం బ్యూరో )భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఓటరు సహాయక కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఈ విషయమై సెక్టోరల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉలవపాడు మండలం కరేడు గ్రామంలోని పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విద్యాధరితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని, వేసవికాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సెక్టోరల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అని ఏర్పాట్లు ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. ఉలవపాడు సమీపంలోని జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన పోలీసు చెక్పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర సామగ్రి తరలించే వాహనాలపై నిఘా ఉంచి సీజ్ చేయాలని సూచించారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. సి విజిల్, 1950 కాల్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీసి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. సింగిల్ విండో పర్మిషన్ సెల్ ను సందర్శించి పలు అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకౌంటింగ్ కి, వీడియో వ్యూవింగ్ టీం పనితీరును పరిశీలించి, అన్ని రికార్డులను పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.కలెక్టర్ వెంట కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విద్యాధరి, తాసిల్దార్ ప్రేమ్ చంద్రారెడ్డి, సెక్టోరల్ అధికారి పివి రమణయ్య, బి ఎల్ వో లు ఉన్నారు.

# టిడిపి హయంలో చిట్టమూరు మండలం లో 224కోట్లు 18లక్షలు అభివృద్ధి..

## గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున



నెల్లూరు మార్చి 25(తరణం బ్యూరో )చిట్టామూరు మండలం ఈశ్వర వాక లో ఎస్సీ కాలనీలో సూపర్ -6 పథకాలు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో భాగంగా...మాజీ శాసన సభ్యులు,నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆదేశాలమేరకు,మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు,యూనిట్ ఇన్చార్జి కస్తూరయ్య సూచనల తో గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున ఇంటి ఇంటికి వెళ్ళి సూపర్ 6 పథకాలు తెలియజేశారు.ప్రతి సభలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ,నా మైనారిటీ అంటూ మాట్లాడే జగన్.. ఇన్నేళ్ల పాలనలో వారికోసం ఏం చేశారని ప్రశ్నించారు.చిట్టామూరు మండలాల్లో 224 కోట్ల 81 లక్షల రూపాయల తో అభివృద్ధి కార్యక్రమాలు ఘనత మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ దక్కుతుంది.రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు,గూడూరు లో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుంది. వైకాపా రాక్షస పరిపాలనకు స్వస్తి చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటు టిడిపికి వేయాలి.టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే విద్యార్థులకు,నిరుద్యోగులకు,మహిళలకు,రైతులకు బంగారు భవిష్యత్తు కలుగుతుంది. తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, కుటుంబ సాధికారిక సారథులు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రాస్‌మింటన్ జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులు ఎంపిక.

## ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు.





మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఈ నెల 29 వ తేది నుండి జరగనున్న క్రాస్‌మింటన్ జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రాస్‌మింటన్ క్రీడాకారులు ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ మిని నేషనల్స్‌కు హషన్, హనీష్, ప్రణతి, సబ్ జూనియర్ నేషనల్స్ అరుణ్, జగదీష్, సీనియర్ నేషనల్స్ కు ఎం. శృతి, ఎం. భాస్కర్ నాయుడు, ఎం. ఆదిత్య నాయుడు తదితర క్రీడాకారులు ఎంపిక అయ్యారని స్పష్టం చేశారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం నోయిడా లో ఇండస్ ర్యాలీ స్కూల్ నందు జరగనున్న అంతర్జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్ షిప్‌లో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఆడేందుకు తాను ఆంధ్రప్రదేశ్ తరపున మదనపల్లె నుండి ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు చెప్పారు.ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రాస్‌మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మదనపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రవి కుమార్, శ్రీ వేద స్కూల్ లక్ష్మి నారాయణ లు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు. అలాగే మదనపల్లి పేరును, ఖ్యాతిని క్రీడల ద్వారా ప్రపంచానికి ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ పోటీల లో ఆంధ్రప్రదేశ్ క్రాస్‌మింటన్ క్రీడాకారులు ప్రత్యేక ప్రతిభ ను కనబరిచి, పథకాలతో క్రీడాస్ఫూర్తిని చాటి చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఈ జాతీయ అంతర్జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటి పథకాలు సాధిస్తారు అన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాను కూడా పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

# స్టార్ మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు అల్లా బకాష్



అన్నమయ్య మార్చి25( తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా కేంద్రంరాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్ లో స్టార్ మార్ట్ యాజమాన్యం అమీర్ బాష, ఖాదర్ ఖాన్ లఆహ్వానం మేర కు ప్రారంభోత్సవంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. మార్ట్ లో ఉన్న డ్రై ఫ్రూట్స్, 'సి' ఫుడ్స్, ఐస్ క్రీం, ఫ్రెష్ పండ్ల రసాలు, లస్సి, అక్కడ ఉన్న ఫ్రెష్ ఐటమ్స్ అన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు మాత్రమే విక్రయించి కస్టమర్ల మన్ననలు పొందాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్, మంజునాథ, రమణ, నాగరాజ, వెంకటసుబ్బయ్య, చంద్ర, మల్లయ్య ,ఇమ్రాన్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# కెమిస్ట్రీ ,హిస్టరీ అధ్యాపకులు మూల్యాంకన సెంటర్ హాజరు కావాలి

## ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప మార్చ్ 25 (తరణం విలేకరి)వైయస్సార్ జిల్లాఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యూషన్ క్యాంప్) 26.03.24 రోజున కెమిస్ట్రీ, హిస్టరీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమగును. స్పాట్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఆయా జూనియర్ కాలేజీల జ్ఞానభూమి లాగిన్ లో ఉ ం చ్ బ డ్డా ం ు ు . క్ ళా ా శ్ ల ప్రధానోపాధ్యాయులు వాటిని డౌన్లోడ్ చేసుకొని, తమ తమ లెక్చరర్ లను అందర్నీ రిలీవ్ చేసి, మూల్యాంకనకు ఉదయం 10 గంటలకు హాజరయ్యేలా చూడాలని వెంకటసుసుబ్బయ్య,ఆర్ఐఓ కడప,ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పాట వాల్యుయేషన్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ పొందిన అధ్యాపకులు మూల్యాంకనానికి హాజరు అయ్యేలా చూడడం కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్యం బాధ్యత. హాజరుకాని ప్రతి అధ్యాపకుని మీద రోజుకు వెయ్యి రూపాయల ప్రకారం, కాలేజీ ప్రిన్సిపల్ మరియు యాజమాన్యాలపై జరిమానా విధించబడును మరియ కఠిన చర్యలు తీసుకొనబడునని ఇంటర్మీడియ మండలి కార్యదర్శి సౌరవ్ గౌర్ ఇదివరకే హెచ్చరించినట్టు, ఆర్ఐఓ శ్రీ బండి వెంకటసుబ్బయ్య ఈ ప్రకటనలు తెలియజేశారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లో అంగరంగ వైభవంగా హెూలీ వేడుకలు.





మదనపల్లి మార్చి 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు అంగరంగ వైభవంగా హెూలీ వేడుకలు జరిగాయి. సోమవారం దేవత నగర్ గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు రంగు రంగు పువ్వులతో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, జనరల్ సెక్రటరీ ఏ కవితా రాణి ని మరియు కోశాధికారి గిరిజా అమ్మల్ ను ఆహ్వానించారు. హెూలీ పండుగ ప్రత్యేకత గురించి పిల్లలు ఉపన్యాసాలు, ఆటపాటలతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ హెూలీ పండుగ విశిష్టత మరియు చెడుపై మంచి గెలవడానికి ప్రతీకగా అన వాయితీగా పండుగను జరుపు కొంటా మన్నారు. కవితా రాణి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రతి పండగ విశిష్టతను తెలియజేయడం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా పిల్లలు మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది రంగులు ఆటపాటలతో సంతోషాన్ని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది జనార్ధన రెడ్డి, ప్రసన్న, అజయ్, గౌసియా బేగం, రెడ్డి శంకర్, గులాబ్ జాన్, రెడ్డప్ప, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండగ గా శ్రీ లక్ష్మీ నృసింహ కళ్యాణం



కమలాపురం, మార్చి 25(తరణం విలేకరి)కమలాపురంమాచి రెడ్డి పల్లి లో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి కళ్యాణం వైభవంగా కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త ,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పు త్తా.నర సింహారెడ్డి ,చైతన్య రెడ్డి,లక్ష్మీరెడ్డి లు తమ తమ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు ,ప్రజలు పాల్గొన్నారుకుంకుమ పూజ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. వందలాది మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొని కార్యక్రమం నిర్వహించారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు

- ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం
- జేఈవో వీరబ్రహ్మం
- సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలి .
- జిల్లా కలెక్టర్ విజయరామరాజు





ఒంటిమిట్ట మార్చి 25 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలు, ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశిల్ జిల్లా యంత్రాంగంతో సోమవారం ఒంటిమిట్టలో జేఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టీటీడీలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జేఈవో అధికారులను కోరారు. గతంలో జరిగిన లోటుపాట్లను సవరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 16వ తేదీ అంకురార్పణ, ఏప్రిల్ 17న శ్రీరామనవమితో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 20వ తేదీ హనుమంత వాహనం, ఏప్రిల్ 21వ తేదీ గరుడవాహనం, ఏప్రిల్ 22వ తేదీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 23న రథోత్సవము, ఏప్రిల్ 25న చక్రస్నానం, ఏప్రిల్ 26న పుష్పయాగము జరుగుతాయని చెప్పారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ,జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశిల్ మాట్లాడుతూ, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టీటీడీ సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవో నటేష్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి .

## ఎమ్మెల్యే పరామర్శ



కమలాపురం, మార్చి 25(తరణం విలేకరి)కమలాపురం మండల పరిధిలోని జంగంపల్లి గ్రామంలో తేనె టీగల దాడిలో ఉపాధి కూలి గంగిరెడ్డి (62) మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహా నికి నివాళి అర్పించి వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు.

# గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు



లక్కిరెడ్డిపల్లి : మార్చ్ 25 తరణం విలేఖరిమండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర ముగిసి రెండవ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారు ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకారంలో లో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు ప్రతివారం సంఖ్య పెరుగుతూనే ఉంది. దీంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని అలయ ప్రధాన అర్చకులు చెల్లు సురేంద్ర యాదవ్, చెల్లు రవి ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు , ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటించాలి

- జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు
- ఏప్రిల్ 16 నుండి 26 వరకు బ్రహ్మోత్సవాలు, 17న శ్రీరామ నవమి పర్వదినం
- శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు



ఒంటిమిట్ట, మార్చి 25 తరణం విలేఖరి : ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటిస్తూ.. ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండరామ బ్రహమోత్సవాలు, కల్యాణ మహోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో... టీటీడీ జేఈవో వి.వీరబ్రహ్మం, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసి గణేష్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ప్రధానంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ఎక్కడా కూడా మోడల్ కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అదేశలు జారీ చేశారు. ఈ విషయంలో టిటిడి అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఏప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున.. భారీ భక్తజన సందోహం రవచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని టిటిడి జేఈవో కు తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు,



ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, మెడికల్ డిపార్ట్మెంట్ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు.. అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 22వ తేదీన సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 సమయంలో కల్యాణోత్సవం చేస్తున్నందున విద్యుత్ దీపాలంకరణతో పాటు.. అత్యంత పటిష్ట భద్రతా చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా.. ఎక్కడా కూడా రాజకీయ నాయకుల ఫోటోలు బ్యానర్లు, కటౌట్లపై కనిపించకుండా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ.. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించకుండా విధులు నిర్వహించడంతో పాటు.. కోడ్ ఉల్లంఘన ఎక్కడ జరగకుండా చర్యకు తీసుకుంటామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు నదించాలన్నారు.జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తితిదే అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. కల్యాణ వేదిక, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలుఏప్రిల్ 16న సాయంత్రం – అంకురార్పణ17వ తేదీన ఉదయం – ధ్వజారోహణం(మీథున లగ్నం) సాయంత్రం – శేష వాహన సేవ18న ఉదయం – వేణుగానాలంకారము, సాయంత్రం – హంస వాహన సేవ19న ఉదయం – వటపత్రశాయి అలంకారము, సాయంత్రం – సింహ వాహన సేవ20న ఉదయం – నవనీత కృష్ణాలంకారము, సాయంత్రం – హనుమత్సేవ21న ఉదయం – మోహినీ అలంకారము, సాయంత్రం – గరుడసేవ22న ఉదయం – శివధనుర్భంగాలంకారము, సాయంత్రం – కళ్యాణోత్సవము(సా.6.30– రా.8.30)/ గజవాహనము 23న ఉదయం – రథోత్సవం24న ఉదయం – కాళీయమర్ధనాలంకారము, సాయంత్రం – అశ్వవాహన సేవ25న ఉదయం – చక్రస్నానం, సాయంత్రం – ధ్వజావరోహణం.26న సాయంత్రం – పుష్పయాగం.ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, సివిఎస్ఓ నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవోల నటేష్ బాబు, కడప డీఎస్పీ షరీఫ్, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, ఏపీఎంఐపి పీడి రవీంద్రారెడ్డి, ఉద్యాన శాఖ డీడీ రాజీవ్ మైఖేల్, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ, వీరన్న, ఆర్టీవో, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలన చంద్రబాబు తోనే సాధ్యం

## కడప అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి



కడపమార్చి 25(తరణంవిలేకరి) అవినీతిలేని పాలన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని కడప టి డి ని అసెంబ్లీ అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం 12వ డివిజన్లోని ఏపీజే అబ్దుల్ కలాంఈ కార్యక్రమానికి హాజరైన మాధవిరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి టిడిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు గురించి, టీడీపీ, జనసేనరూపొందించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగామాధవిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.15వేలు, ప్రతి విద్యార్థికి నెలకు 1500 అలాగే ప్రతి నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తారని తెలిపారు. అంతేకాకుండా యువగళం కింద 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు, కౌలు రైతులకు కూడా అందిస్తారని చెప్పారు. రైతులకు ఉచిత కరెంటు కొనసాగిస్తారని, ప్రతి ఒక్కరికి తాగునీటి కుళాయి అందిస్తారని, పూర్ టు రిచ్ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు భవిష్యత్తులో పై చదువులకు విదేశాలకు వెళ్లే దానికి కూడా కృషి చేస్తారని ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే దూరదృష్టి కలిగిన నేత రాష్ట్రానికి ఎంతో అవసరమని అలాంటి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని అన్నారు. అన్నిమ్గాలపై దాడులు చేస్తూభయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు పాలన వరంగా ఈ నిర్వీర్యం అయ్యాయని కేవలం అధికార పార్టీ నేతలు వైసీపీ ప్రభుత్వంలో సొంత లబ్ది కోసం ప్రకృతి వనరులను, ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని,అయినప్పటికీ బాధ్యతగల అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజా స్వామ్య విలువలకు, ప్రజా పాలనకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలను ప్రోత్సహించిన ఏ ఒక్క అధికారిని వదిలే ప్రసక్తి ఉండదని, చట్టపరంగా ప్రజాస్వామ పద్ధతిలో అలాంటి అక్రమార్కులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాసంక్షేమం కోసమే జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీల సంకీర్ణ కూటమి ఏర్పడి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలనను కొనసాగించాలన్న ధ్యేయంతో ముందుకు రావడం జరుగుతోందన్నారు. కావున ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. సంక్షేమ పాలనకోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపినగర అధ్యక్షులు శివకొండ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రవిశంకర్ రెడ్డి, జయరాం శారదమ్మ, పద్మావతి, శ్రీధర్, అమర్నాథ్రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ సింగమలఅమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.